


# నవభూమి

## జిల్లా అనుబంధం

23 మే,2025 శుక్రవారం పేజీలు:9

www.epaper.navabhoomi.in


# భూ భారతి చట్టంతో ప్రజల భూ సమస్యలు పరిష్కారం

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కలెక్టరేట్‌లో మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం నవభూమి బ్యూరో, మే 22:** ప్రభుత్వం భూ భారతి, ఇందిరమ్మ ఇండ్లు అంశాలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని, ప్రజల సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ధరణి చట్టాన్ని ప్రక్షాళన చేసి, ప్రజలు మెచ్చే విధంగా భూ భారతి చట్టాన్ని తెచ్చామన్నారు. చట్టం విధి విధానాలపై ప్రజల్లో అవగాహన కు మండల కేంద్రాల్లో అవగాహన సదస్సులు చేపట్టినట్లు, రాష్ట్రంలోని 33 జిల్లాలకు గాను 29 జిల్లాల్లో ప్రత్యక్షంగా తాను పర్యటించినట్లు తెలిపారు. ఏ గ్రామం, ఏ ప్రాంతానికి వెళ్లిన ప్రజలు ధరనితో ఎన్ని ఇబ్బందులు పడ్డారో చూశానని అన్నారు. అన్ని ప్రాంతాల ప్రజలు, ఆసాములు భూ భారతి చట్టంపై సంతోషం వెలిబుచ్చారన్నారు. అన్ని జిల్లాల కలెక్టర్ల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకున్నామన్నారు.

జిల్లాలోని నేలకొండపల్లి మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేసి, అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, దాదాపు 3200 దరఖాస్తులు స్వీకరించామన్నారు. దరఖాస్తుల్లో 50 శాతానికి పైగా సాదా బైనామ కి సంబంధించి ఉన్నాయని, కోర్ట్ లో సాదా బైనామ కి సంబంధించి కేస్ వెకేట్ కాగానే పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. జూన్ 2 నాటికి మొదటి విడత పైలట్ మండలాల అన్ని సమస్యలు, రెండో విడత 28 మండలాల్లో సత్వర పరిష్కార సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. సాగుయోగ్యమైన అసైన్డ్ భూముల్లో ఉన్న కడు పేదవారికి పట్టాలు ఇస్తామన్నారు. జూన్ 3 నుండి 20 వరకు భూ భారతిచట్టం ద్వారా రెవెన్యూ సమస్యలు పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం గ్రామాలకు వస్తుందన్నారు. ప్రతి భూ సమస్య పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధి తో పనిచేస్తారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం పేదవారికి ఇస్తుందని మంత్రి తెలిపారు. అందులో 1.95 లక్షల లబ్ధిదారులను ఇప్పటికే ఫైనల్ చేశామన్నారు. మిగతా 2.55 లక్షల లబ్ధిదారులను ఈ నెలాఖరుకు ఫైనల్ చేస్తామన్నారు. రాష్ట్రంలోని 9800 చెంచు, చెంచు ఉపకులాల కుటుంబాలన్నింటికి పూర్తిగా ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామన్నారు. ఐటీడీఏ ప్రాంతాల్లోని గిరిజనులకు అదనంగా మరో 10 వేల ఇండ్లు ఇస్తామన్నారు. పైలట్ గా ప్రతి మండలం నుండి ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి, 8 వేల ఇండ్లు నిర్మాణాలు జరుగుతున్నట్లు తెలిపారు. ఇండ్లు ప్రారంభించిన వారికి మొదటి విడత పేమెంట్ అందజేశామన్నారు. ప్రతి సోమవారం పేమెంట్ చేపడుతున్నట్లు తెలిపారు. జూన్ 2 న కనీసం వేయి ఇండ్లు నిర్మాణం పూర్తి చేసి, ప్రారంభోత్సవం చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రాబోయే 3-4 సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామన్నారు. లైసెన్స్ సర్వేయర్లకు నోటిఫికేషన్ ఇస్తే, రాష్ట్ర వ్యాప్తంగా 10 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయన్నారు. 50 పనిదినాల్లో వీరికి శిక్షణ ఇచ్చి, అనంతరం పరీక్ష పెట్టి, ఉత్తీర్ణత పొందిన వారిని లైసెన్స్డ సర్వేయర్ గా గుర్తిస్తామన్నారు. ఖమ్మం జిల్లాలో 458 లైసెన్స్డ సర్వేయర్ కి దరఖాస్తు చేశారన్నారు. ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేసి, నిరుద్యోగ యువతకు ప్రతి నెల ఆదాయం వచ్చే విధంగా కార్యాచరణ చేస్తామన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారైని నియమిస్తామని మంత్రి తెలిపారు. గతంలో విఆర్వో, విఆర్ఏ లుగా పనిచేసిన వారి నుండి అప్షన్లు తీసికొని, వారికి ఈ నెల 27న పరీక్ష నిర్వహించి, ఉత్తీర్ణత పొందిన వారిని గ్రామ రెవెన్యూ అధికారిగా నియమిస్తామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకున్నా, వచ్చిన ఆదాయంతో అప్పులు కడుతూ, అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. కాస్త ఆలస్యమైన ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని అమలు చేస్తామని మంత్రి తెలిపారు

# కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్‌ను డీజీపీ ప్రశంస

- పాక్సో కేసులలో త్వరితగతిన దర్యాప్తును పూర్తి చేసి కేసుల పరిష్కారానికి కృషి చేసిన డిఎస్పీ
- కొత్తగూడెం డిఎస్పి రెహమాన్‌ను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





**కొత్తగూడెం మే 22 నవభూమి ప్రతినిధి:** పోలీస్ శాఖలోని వివిధ విభాగాలలో పనిచేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి బుధవారం హైదరాబాదులోని డీజీపీ కార్యాలయంలో డీజీపీ జితేందర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పోక్సో కేసులలో త్వరతగతిన దర్యాప్తు పూర్తి చేసి కేసుల పరిష్కారానికి కృషి చేసినందుకు డీజిపి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం తన కార్యాలయంలో డిఎస్పీ రెహమాన్ ను ప్రత్యేకంగా అభినందించారు

# భాగ్యరెడ్డి వర్మ సేవలు చిరస్మరణీయం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్





**కొత్తగూడెం మే 22 నవభూమి ప్రతినిధి:** దళిత వైతాళికులు, సంఘ సంస్కర్త ఎం.వి.భాగ్యరెడ్డి వర్మ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన జీవితం భావితరాలకు ఆదర్శం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కొనియాడారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరంలో సంఘసంస్కర్త ఎం.వి.భాగ్యరెడ్డి వర్మ 137వ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలిసి భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భాగ్యరెడ్డి వర్మ హైదరాబాద్ కేంద్రంగా దళిత ఉద్యమానికి దారి చూపిన ఉద్యమకారుడు, హక్కుల కార్యకర్త అన్నారు. దళిత పాఠశాలలు స్థాపించి బాల్య వివాహాలు, అంటరానితనం వంటి దురాచారాలపై ఉద్యమించారన్నారని ప్రశంసించారు. అహింస సమాజాన్ని స్థాపించి సంఘ సంస్కరణలకు, దళితుల అభ్యున్నతికి గట్టి పునాది వేశారన్నారు. మద్యపాన నిషేధం, గ్రంథాలయాలు ఏర్పాటు వంటి కార్యక్రమాలలో తనదైన ముద్ర వేశారని ఆయన పేర్కొన్నారు. దళితుల అభ్యున్నతికి చేసిన కృషిని స్మరించుకుందామన్నారు

# హైలెవల్ వంతెనకు నిధులు మంజూరు చేయాలి



**గార్ల, నవభూమి,మే 22:** గార్ల మండలం రాం పురం సమీపంలోని పాకాల ఏటిపై హైలేవల్ వంతెన నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గుండా వెంకట్ రెడ్డి, గార్ల మాజీ జడ్పీ టీ సి జాటోతు ఝాన్సీ లక్ష్మి, మండల అఖిల పక్షం నాయకులు విజ్ఞప్తి చేశారు. గార్ల మీదుగా కారేపల్లి మండల పర్యటనకు వెళుతున్న మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కలిసి అందించిన వినతి పత్రం ప్రతులను గురువారం స్థానిక విలేఖరులకు అందించారు. హైలెవల్ వంతెన నిర్మాణానికి 20 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని, ఇందుకై పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేసి టెండర్లు ఖరారు చేయాలని కోరారు. దీంతో స్పందించిన మంత్రి శ్రీనివాస్ రెడ్డి పూర్తి ప్రతిపాదన తీసుకొని హైదరాబాద్ రావాలని నాయకులకు కోరారు. మంత్రిని కలిసి వారిలో గార్ల మాజీ ఎంపీపీ మాలోతు వెంకట్ లాల్, కాంగ్రెస్ నాయకులు కృష్ణ గౌడ్, షేక్ యాకుబ్ పాష, రవి, హాతిరాం, బాబు లాల్, మురళి, విమల్ కుమార్ జైన్, జంపాల వెంకన్న, రాధా కృష్ణ, ఖదీర్ బాబా, తదితరులున్నారు

# కొత్తగూడెం అదనపు ఎస్పీ ఆపరేషన్‌గా నరేందర్



**కొత్తగూడెం మే 22, నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం అదనపు ఎస్పీ ఆపరేషన్స్ గా జి. నరేందర్ ను నియమిస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్త గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 30 మంది అదనపు ఎస్పీలకు గురువారం పోస్టింగులు దక్కాయి

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి
- జూన్ 2 కల్లా పైలట్ మండలంలో దరఖాస్తులన్నింటికి పరిష్కారం చూపాలి
- ఎదులాపురం మునిసిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలి
- కలెక్టరేట్‌లో ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, ఎదులాపురం మునిసిపాలిటీ అభివృద్ధిపై సమీక్ష చేసిన మంత్రి పొంగులేటి









**ఖమ్మం నవభూమి బ్యూరో, మే 22:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, ఎదులాపురం మునిసిపాలిటీ అభివృద్ధి పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను అధికారులు చిత్తశుద్ధి తో పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల క్రింద మొదటి విడతగా ప్రతి మండలంలోని ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి జిల్లా వ్యాప్తంగా 875 ఇండ్లు మంజూరు చేయగా, 475 ఇండ్లు గ్రౌండింగ్ అయినట్లు తెలిపారు. 420 కి పైగా ఇండ్లు బేస్మెంట్ లెవల్ పూర్తి చేయగా, మొదటి విడత లక్ష రూపాయలు మంజూరు చేశామన్నారు. ప్రస్తుతం ఇండ్లు కట్టుకొవడానికి సిద్ధంగా లేని వారి నుండి అంగీకారం తీసుకొని, అర్హులైన మరొకరికి మంజూరు కు చర్యలు తీసుకోవాలని అన్నారు. డ్వాక్రా ద్వారా రుణాలు అవసరమయ్యే వారికి అందించాలని, డ్రాప్ అయ్యే వారిని రెండో విడతలో కేటాయించాలని అన్నారు. ప్రతి సోమవారం విడతల వారి డబ్బును మంజూరు చేసి, లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు.

రెండో విడత క్రింద నియోజకవర్గానికి 3500 ఇండ్లు కేటాయించగా, జిల్లాకు 17983 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లక్ష్యం కేటాయించామన్నారు. 12276 ఇండ్లకు సంబంధిత నియోజకవర్గాల నుండి మంజూరు కు ప్రతిపాదనలు రాగా, ఇప్పటివరకు 7212 ఇండ్లు ఇంచార్జ్ మంత్రివర్యుల ఆమోదం పొంది, జాబితా అందిందన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి, లబ్ధిదారుల జాబితా వచ్చే నెల మొదటి వారంలో పూర్తి చేయాలన్నారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపికకు విధి విధానాలు ఖచ్చితంగా అమలు పర్చాలన్నారు. కడు పేదవారు, ఇండ్ల స్థలం లేనివారిని ఎంపిక చేయాలన్నారు. భూ భారతి-2025 క్రింద ప్రతి మండలంలో అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. పైలట్ ప్రాజెక్ట్ క్రింద జిల్లాలోని నేలకొండపల్లి మండలాన్ని ఎంపిక చేసి, మండలంలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యల దరఖాస్తులు స్వీకరించామన్నారు. రెండో విడతగా జిల్లాలోని బోనకల్ మండలంలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించామన్నారు.

నేలకొండపల్లి మండలంలో రెవెన్యూ సదస్సుల ద్వారా 3264 దరఖాస్తులు స్వీకరించగా, అందులో 1786 సాదా బైనామ దరఖాస్తులు ఉన్నట్లు తెలిపారు. కోర్ట్ నుండి సాదా బైనామా విషయమై కేస్ వెకేట్ కాగానే, దరఖాస్తులు పరిష్కారం చేసేలా విచారణ లు, సర్వేలు పూర్తిచేసి, సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ భూమి, భూసేకర చేసిన భూమి విషయంలో జాగ్రత్తలు చేపట్టాలన్నారు. అసైన్డ్ భూముల్లో ఉన్న పేదవారికి పట్టాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సిసిఎల్ఏ నుండి ఏలాంటి ఉత్తర్వులు కావాలన్న సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లాలోని ఎర్రుపాలెం మండలం మూలుగుమాడును రీ సర్వే కి పైలట్ గ్రామంగా ఎంపిక చేశామన్నారు. పైలట్ గ్రామంలో రీ సర్వే పూర్తిచేస్తే, భవిష్యత్తులో రాష్ట్ర మంతటికి రీ సర్వే కి సమస్యలు విషయమై క్లారిటీ వస్తుందన్నారు. రీ సర్వే లో ప్రజల ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని, రీ సర్వే తో నక్ష తయారుతో మంచి జరుగుతుందా, సమస్యలు పరిష్కారం అవుతున్నాయా, ఎందరికి మంచి జరుగుతుంది వాస్తవ నివేదిక సమర్పించాలన్నారు.

జూన్ 2 నుండి అన్ని మండలాల్లో సర్వేకి, మండలానికి 2 టీములు సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో 465 మంది లైసెన్స్ సర్వేయర్లకు దరఖాస్తు చేశారని, రిటైర్, ప్రస్తుత సర్వేయర్లతో వీరందరికి శిక్షణ ఇవ్వాలన్నారు. శిక్షణ సోమవారం నుండి ప్రారంభించాలని, శిక్షణకు జిల్లాలో పక్కా ప్రణాళిక చేయాలన్నారు. ఎదులాపురం మునిసిపాలిటీ ని ఆదర్శంగా తీర్చిదిద్దే%శీ%దుకు చేపట్టాల్సిన పనుల విషయమై ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మునిసిపాలిటీ లో 32 వార్డులు, 60 వేల జనాభా ఉందన్నారు. పారిశుద్ధ్యం, పెండింగ్ బిల్లులు, అనుమతులపై దృష్టి పెట్టాలన్నారు. వ్యర్థాల నుండి ఆదాయం సమకూరే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కావాల్సిన సిబ్బంది ఏర్పాటుచేస్తామన్నారు. ప్రభుత్వ భూమిని గుర్తించి, రక్షణ చేయాలన్నారు. త్రాగునీటి, రోడ్లు, సదుపాయాల, హై టెన్షన్ వైర్ల తరలింపు కు చర్యలు తీసుకోవాలని అన్నారు. తీగల వంతెన నిర్మాణంలో ఇండ్లు కోల్పోయిన 28 మంది పేదవారికి ప్రత్యామ్నాయ స్థలం చూపాలన్నారు. తక్కువ మొత్తంలో అందంగా మునిసిపాలిటీ ని తీర్చిదిద్దేందుకు ప్రణాళిక చేయాలన్నారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల వేగవంతానికి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించామన్నారు. భూ భారతి క్రింద పైలట్ మండలాల భూ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ చేశామన్నారు. ఎదులాపురం మునిసిపాలిటీ లో పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు. మునిసిపాలిటీ అభివృద్ధి కి ప్రాధాన్యత ప్రకారం పనులు చేపట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఎదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, తహశీల్దార్లు వెంకటేశ్వర్లు, రమాదేవి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ న్యాయవాదుల పక్షపాతి

- కొత్తగూడెం న్యాయవాదులతో ముఖాముఖిలో ఏనుగుల రాకేష్ రెడ్డి





**కొత్తగూడెం మే 22 నవభూమి ప్రతినిధి:** బిఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ సెల్ ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ బిఆర్ఎస్ అభ్యర్థి గా పోటీ చేసిన అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కొత్తగూడెం బార్ అసోసియేషన్ కు విచ్చేశారు. అనంతరం సంకుబాపన అనుదీప్ ఆధ్వర్యంలో జరిగిన న్యాయవాదులతో ముఖాముఖి కార్యక్రమంలో రాకేష్ రెడ్డి, లక్కినేని సత్యనారాయణ, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదుల సంక్షేమానికి బిఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందని, ముఖ్యంగా న్యాయవాద వృత్తి లో ప్రతిష్ఠను నిలుపుకోవడానికి, వారి ఆరోగ్య భద్రతను, ఆర్థిక స్థిరతను దృష్టిలో ఉంచుకొని అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చిందని అన్నారు. ముఖ్యంగా, న్యాయవాదుల కోసం ప్రత్యేక హెల్త్ కార్డుల అమలు ద్వారా, వైద్య సేవలకు అందుబాటులో కల్పించడమే కాకుండా, కుటుంబ సభ్యుల ఆరోగ్య భద్రతకు మేరుగైన భరోసా ఇచ్చిందని నాటి ముఖ్యమంత్రి కేసిఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టి ఇది రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది న్యాయవాదులకు మరియు వారి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో, దేశం మొత్తం లాక్‌డౌన్ లో ఉండగా, న్యాయవాదులు తీవ్ర ఆర్థిక సంక్షోభానికి గురైన సందర్భంలో, నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం, నాటి ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రత్యేకంగా స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అందరు న్యాయవాదులకు రెండు పర్యాయాలు ఆర్థిక సహకారం అందించారని ఇది అప్పట్లో దేశంలో మరెక్కడా జరుగని విధంగా ఒక మైలురాయిగా నిలిచిందన్నారు. ఈ చర్యలన్నీ న్యాయవాద వృత్తి పట్ల బిఆర్ఎస్ ప్రభుత్వ దృఢమైన పక్షపాతం, నిబద్ధత, గౌరవం అనే దానికి నిదర్శనంగా నిలుస్తున్నాయని గుర్తు చేశారు. న్యాయవాదుల సంక్షేమాన్ని ప్రభుత్వ విధానాల్లో భాగం చేసుకొని, న్యాయవాదులకు వంద కోట్ల రూపాయలతో నిధితో అడ్వకేట్స్ వేల్ఫేర్ ట్రస్టు ను ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి తోడ్పడిన ఏకైక ప్రభుత్వం టబిఆర్ఎస్ ప్రభుత్వం అని ధైర్యంగా చెప్పవచ్చు అని అన్నారు. ఈ నేపథ్యంలో న్యాయవాద సంఘాలు, న్యాయవాదులు, ఈ సేవలను గుర్తుంచుకొని, బిఆర్ఎస్ పార్టీ చేసిన సేవలకు గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందని న్యాయవాదుల మద్దతు బిఆర్ఎస్ కు అందించాలని న్యాయవాదులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షులు జనపరెడ్డి గోపి కృష్ణ, బిఆర్ఎస్ లీగల్ సెల్ సినియర్ న్యాయవాదులు వై.బాబురావు, తోగరు రాజశేఖర్, యస్.విజయ భాస్కర్ రెడ్డి, బార్ అసోసియేషన్ సినియర్ న్యాయవాదులు ఆర్.విజయ్ కుమార్, వి.నాగిరెడ్డి, వి.కోటం రాజు, జే.పద్మనాభరావు, జీ.రాంమూర్తి, అంబటి రమేష్, మహమ్మద్ సాదిక్ పాషా, యర్ర కామేష్, బండ్ల రాజశేఖర్, డి. రాజేందర్, బిఆర్ఎస్ లీగల్ సెల్ భాధ్యులు సంకుబాపన అనుదీప్, సామంత్, దేవేంద్ర వర ప్రసాద్, అంకుష్ పాష, మునికోటి రాకేష్, లావుద్య రమేష్, థరవత్ రాధాకృష్ణ, సయ్యద్ ముజిబ్ ఉల్లా, మహేష్ ఆనంద్, మహిళా న్యాయవాదులు ఆడపాల మహాలక్ష్మి, కాకాటి నీలివేణి, జ్యోతి విశ్వకర్మ, అరుణ లత, బేబి షామిలి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేత



**ఖమ్మం, క్రైం, నవభూమి, మే 22:** స్థానిక మహిళ పోలీస్ స్టేషన్ లో భాధ్యతలు నిర్వహిస్తూ అనారోగ్యంతో ఇటీవల మరణించిన హెడ్ కానిస్టేబుల్ కె.తిరుమలరావు, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ జె.క్రిష్ణ కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 7,99,000/- రూపాయల భద్రత ఎక్సిగ్రేసియా చెక్కు ను గురువారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు

## పిఈటిలకు రెండో రోజు శిక్షణా తరగతులు



**టేకులపల్లి మే 22 నవభూమి ప్రతినిధి:** టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న వ్యాయామ ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమంలో గురువారం ఇంపాక్ట్ సంస్థ ప్రతినిధి వెంకటేశ్వర బాబు మోటివేషనల్ క్లాస్ ఇవ్వడం జరిగింది. విద్యార్థులు పాఠశాలలో ఏ విధంగా ఉండాలి, ప్రస్తుతం ఎలా ఉన్నారు, వారిని ఏ విధంగా తీర్చి దిద్దాలి అనే విషయాలను చక్కగా ఈ మోటివేషనల్ క్లాసులో తెలియ పరిచారు. ఈ కార్యక్రమంలో కోర్సు ఇంచార్జి మెరుగు శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్ లు నరేశ్ కుమార్, శ్రీనివాస్, కవిత, రామనాథం, ఎంఐఎస్ కోఆర్డినేటర్ సంధ్య పాల్గొన్నారు

## హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు

**రుద్రంపూర్ మే 23 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ధన్బాద్ లో గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా చుంచుపల్లి మండలం. ధన్బాద్ గ్రామపంచాయతీ నందు పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం నందు స్వామి వారి భక్తులు పూజలు జరిపించి,




స్వామివారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అదేవిధంగా. అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూక్య శ్రీదేవి నాయక్, ప్రేమ్ కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



# విత్తనాలు కొనేప్రతి రైతుబిల్లు తప్పనిసరిగా తీసుకోవాలి

- పంటకాలం పూర్తయ్యే వరకు బిల్లును భద్రపరుచుకోవాలి
- నేలకొండపల్లి మండల వ్యవసాయశాఖ అధికారి ఎం రాధ

**నేలకొండపల్లి నవభూమి, మే 22:** -వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో రైతులు నాణ్యమైనవిత్తనాలఎంపికలోజాగ్రత్తవహించాలని. నేలకొండపల్లి మండలం వ్యవసాయ శాఖ అధికారి రాధా తెలిపారు. గురువారం ఆమెను కలిసిన విజన్ ఆంధ్ర ప్రతినిధితో మాట్లాడుతూ.వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన అధికారిక డీలర్లు వద్ద నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని.కొనుగోలు సమయంలో రైతులు బిల్లును తప్పనిసరిగా అడిగి తీసుకోవాలని.బిల్లుపై డీలర్ మరియు రైతు సంతకాలు తప్పనిసరిగా ఉండే విధంగా చూసుకోవాలని.బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచు కోవాలని.అవసరం అయినప్పుడు ఇది ఆధారంగా ఉపయోగపడుతుందని రాధా చెప్పారు.స్థానిక పరిస్థితులకు అనుకూలమైన, మంచి దిగుబడి ఇచ్చే, మార్కెట్లో పేరు పొందిన కంపెనీల విత్తనాలను మాత్రమే




రైతులు ఎంపిక చేసుకోవాలని లైసెన్స్ లేని వ్యాపారుల వద్ద నుంచి విత్తనాలను కొనుగోలు చేయవద్దని,గ్రామాల్లో తిరుగుతూ విత్తనాలు విక్రయించే, బిల్లులు ఇవ్వని వ్యాపారులను చూసిన వెంటనే రైతులువ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని రాధా సూచించారు.గడ్డి మందు తట్టుకునే రకాలు అంటూ బీ.టీ.%×××% విత్తనాలు అమ్ముతున్న వారిని గుర్తించినప్పుడు వెంటనే వ్యవసాయ అధికారులకుసమాచారం ఇవ్వాలని రాధా చెప్పారు.ఇవి భారత ప్రభుత్వం నుంచి అనుమతి లేని విత్తనాలు తయారీ, విక్రయమే కాకుండా కొనుగోలు చేసిన రైతు కూడా చట్ట పరంగా బాధ్యత వహించాల్సివుంటుందని ఆమె చెప్పారు. గ్రామాలలోఎవరైనా డబ్బు అడ్వాన్సుగా తీసుకుంటూ విత్తనాలు విక్రయిస్తే వెంటనే రైతులువ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని రాధ చెప్పారు . రైతులువిత్తనాలుకొనేవిషయంలోఎవరికైనా అవగాహన లేక అనుమానంగా ఉంటే అలాంటివారు మీకు దగ్గరలో ఉన్న ఏఈఓ లను కానీ లేదా తనను సలహా అడగవలసిందిగా ఆమె రైతులకు సూచించారు

# రుద్రంపూర్‌లో జోరుగా అక్రమ మైక్రో ఫైనాన్స్ వ్యాపారం దందా

- ఫైనాన్స్ బాధితుల మీద దౌర్జన్యం చేస్తున్న రికవరీ ఏజెంట్‌లు
- ఇంట్లో పెద్దలు లేనప్పుడు. పిల్లని బెదిరిస్తున్నవైనం, రోజు వారి కూలీలే టార్గెట్

**రుద్రంపూర్ మే 22 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం రుద్రంపూర్ గ్రామపంచాయతీ నిరుపేద, మధ్య తరగతి కుటుంబాల కష్టాలు ఆసరాగా చేసుకొని వడ్డీ వ్యాపారులు పడగ విప్పుతున్నారు. రక రకాల ఫైనాన్స్ పేర్లతో రోజు కూలి చేసుకొనే వారిని టార్గెట్ చేసుకొని అధిక మొత్తంలో వడ్డీ వ్యాపారం కొనసాగిస్తున్నారు. అమాయకులను, చిరు వ్యాపారస్థులనే టార్గెట్ చేసి ఆధార్ కార్డు ఇస్తే చాలు మేము అప్పు ఇస్తాం అంటున్నారు. ప్రజలు తమకున్న అత్యవసర పరిస్థితి, తాత్కాలిక అవసరాలను ఆసరాగా చేసుకుంటున్న ఈ అక్రమ వడ్డీ వ్యాపారస్తులు వారం ఫైనాన్స్, రోజు వారి ఫైనాన్స్, నెల వడ్డీ అనే పేరుతో ప్రతి రోజు ఏదో ఒక ఫైనాన్స్ యజమాని ద్వారా ప్రాంత ప్రజలకు వారికి అప్పులను అంటగడుతున్నారు. ఇలా అవసరాలకు అధిక వడ్డీలకు అప్పులను తీసుకుంటున్న వారంతా వారం తిరిగే లోపు చెల్లించ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు నిత్యం చోటు చేసుకుంటున్నాయి. ఎవరికి అయినా డబ్బులు అవసరం పడితే ఆ ఏరియా



వాళ్ళ అందరినీ ఒక గ్రూప్ గా ఏర్పరిచి వారి దగ్గరి నుండి ఆధార్ కార్డ్, పాన్ కార్డు, ఇంటి పన్ను, బ్యాంకు పాస్ బుక్, ఇలా రక రకాల పత్రాలు వారి దగ్గరి నుండి తీసుకొని అధిక మొత్తంలో వడ్డీ లు వసూలు చేస్తున్నారు. మొదటగా గ్రూప్ లో ఉన్న సభ్యులందరికీ ఒక్కకొకరికి కొంచెం డబ్బు ఇచ్చి ఇచ్చి, అందులో కొంచెం ఇన్సూరెన్స్ పేరుతో కట్ చేసుకుని మిగతా డబ్బులు ఇచ్చి, వాటిని నెలలుగా విభజించి నెలకు అధిక వడ్డీ రూపంలో వసూలు చేస్తున్నారు. ఒక వారం ఫైనాన్స్ అప్పు తీర్చేందుకు ఇంకో వారం కొత్త ఫైనాన్స్ పేరుతో అప్పులను ప్రజలకు అంటగడుతున్నారు. ఈ విధంగా అనేక కంపెనీల నుండి డబ్బులు తీసుకుని వాటిని సకాలంలో కట్టలేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వాయిదాలు కట్టకపోతే సంబంధిత ఫైనాన్స్ ఏజెంట్లు ఇంట్లో నుంచి వస్తువులు తీసుకు వెళ్ళే సందర్భాలు కూడా వుంటున్నాయి కనీసం మాకు ఒక వారం టైం లో మన ఇవ్వకుండా. కడతావా చస్తావా అన్న విధంగా ఇబ్బంది పెడుతున్నారు అని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమంగా ఫైనాన్స్ నడిపే వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

# మండలంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**ఏనుకూరు, నవభూమి, మే 22:** జైశ్రీరామ్,జై హనుమాన్ అంటూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో హనుమాన్ జయంతి వేడుకలు భక్తులు గురువారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని బురద రాఘవాపురం గ్రామంలో గల శివాలయ ఆవరణలో ఉన్నటువంటి ఆంజనేయ స్వామి విగ్రహానికి పూజలు నిర్వహించారు. మహిళలు, భక్తులు భారీ ఎత్తున పాల్గొని ర్యాలీ గా ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లతో శోభాయాత్ర చేశారు. ముఖ్యంగా మహిళలు కోలాట నృత్యాలతో అలరింపజేశారు . చిన్నారులు పెద్దలు భక్తులు అందరూ కలిసి బిఆర్ పురం నుండి కోదండరాంపురం, లచ్చగూడెం, టి ఎల్ పేట గ్రామాల మీదుగా ఏన్కూరు చేరుకొని గార్ల ఒడ్డు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి వెళ్లి అక్కడ పూజలు నిర్వహించారు. దీంతోపాటు హిమం నగర్ శివారులో గల శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మహిళా భక్తులు హనుమాన్ చాలీసా నిర్వహించి ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం వేద పండితులు భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.









# విప్లవ వీరుడు జోగ నర్సయ్య ఆశయాల సాధనకు పోరాడుదాం

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్



**గుండాల మే 22 నవభూమి:** ఆదివాసీ విప్లవ వీరుడు అమరజీవి కామ్రేడ్ జోగ నర్సయ్య ఆశయాల సాధనకు పోరాడుదామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం నాడు తూరుబాక గ్రామంలో తోలెం గోపి అధ్యక్షతన నాలుగవ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే విప్లవ భావాలు పుణికిపుచ్చుకున్న ఆదివాసీ ఆణిముత్యం జోగ నర్సయ్య అని కొనియాడారు. గుండాల మండలం సిపిఎం పార్టీ విస్తరణకు విరామం లేకుండా పని చేశారన్నారు. సిపిఎం మండల కార్యదర్శిగా, ఇల్లందు, పినపాక డివిజన్ కమిటీ సభ్యులుగా బాధ్యతలు నిర్వహించారని, అనేక ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించారన్నారు. గుండాల మండలంలో ప్రజల అభిమానాన్ని పొందిన ఆదర్శ నాయకుడన్నారు. జోగ నర్సయ్య స్ఫూర్తితో రాబోయే కాలంలో గుండాల మండలంలో ఉద్యమాలు నిర్వహిస్తామని, సిపిఎం పార్టీ విస్తరణకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు తోలెం గోపి, దుగ్గి రామ్మూర్తి, కల్తీ సమ్మయ్య, జగదీష్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# గట్టాయిగూడెం శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి



**పాల్వంచ టౌన్ మే 22 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం గట్టాయిగూడెం శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయములో పోటెత్తిన భక్తులు వైశాఖ మాస బహుళపక్ష దశమి, పూర్వాభాద్ర నక్షత్రంనందు జన్మించిన ఆంజనేయ స్వామి జయంతిని గురువారం ప్రపంచమంత వాడ వాడల అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరుపుకుంటారని ఆలయ ప్రధాన అర్చకులు వేణు వెల్లడించారు. పాల్వంచ పట్టణం గట్టాయిగూడెం లో కొలువైన శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి అత్యంత వైభవోపేతంగా జరుపుకున్నారు. తెల్లవారు జాము నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.స్వామి కి పంచామృతాలు, పవిత్ర గంగా జలాలతో అభిషేకం, లక్ష తమలపాకులతో పూజ నిర్వహించారు. మధ్యాహ్నం మహా అన్న దాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. జర్నలిస్ట్ శనగ రామచందర్ రావు ను ఆలయ ప్రధాన అర్చకులు వేణు అయ్యవారు ఘనంగా సన్మానించారు.

# జీ తెలుగు అప్సర అవార్డ్స్, 20 సంవత్సరాల వేడుక

## ■ ఈ శనివారం సాయంత్రం 5:30 గంటలకు!




**ఖమ్మం, 22 మే (నవభూమి):** ప్రారంభించిన రోజునుంచీ ప్రతిభావంతులైన కళాకారులు, దర్శకులు, రచయితలు, నిర్మాతలు, చిత్రబృందం అచంచలమైన అంకితభావంతో ప్రేక్షకుల హృదయాలను కొల్లగొడుతూ తిరుగులేని ఛానల్గా ఎదిగింది జీ తెలుగు. మే 18, 2025కి విజయవంతంగా ఇరవై సంవత్సరాల మైలురాయిని చేరుకున్న సందర్భంగా వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలకు ప్రతిష్ఠాత్మక జీ తెలుగు అప్సర అవార్డులను ప్రదానం చేసింది. వెండితెర, బుల్లితెర తారల సందడితో వైభవంగా జరిగిన జీ తెలుగు అప్సర అవార్డ్స్ ఈ శనివారం, మే 24, 2025 సాయంత్రం 5:30 గంటలకు మీ జీ తెలుగులో ప్రసారం కానుంది! అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి ఎనర్జిటిక్ యాంకర్స్ సుధీర్, రవి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన ఈ కార్యక్రమంలో డ్రామా జూనియర్స్ పిల్లలు చిరంజీవి, బాలకృష్ణ గెటప్‌లో వేదికపైకి వచ్చి ప్రముఖ నటి రోజాకు అవార్డు అందించారు. జయప్రద, ఐశ్వర్య రాజేష్, అనిల్ రావిపూడితో కలిసి సంక్రాంతికి వస్తున్నాం సినిమాలోని సీన్స్ని రీక్రియేట్ చేశారు. అమల అక్కినేని రవి, రోజాతో కలిసి డాన్స్ చేయడమే కాకుండా, జంతు సంరక్షణ, నాగార్జున, నాగచైతన్య, అఖిల్ గురించి పలు విషయాలు పంచుకున్నారు. జయసుధకు అభిమానులు ఆటోగ్రాఫ్‌లతో అలంకరించిన చీరను బహుమతిగా ఇచ్చారు. రమ్యకృష్ణ నటించిన ప్రముఖ పాత్రలతో ఓ చక్కని ప్రదర్శన ఇచ్చారు. మంచు లక్ష్మీ తన డాన్స్తో అలరించగా, కోర్ట్ సినిమా ఫేమ్ శ్రీదేవి తన తల్లి గురించి పంచుకున్న విషయాలు అందరినీ కంటతడి పెట్టించాయి. రవి, సుధీర్ కలిసి డైరెక్టర్ సుకుమార్‌ను పలు సరదా ప్రశ్నలతో ఆటపట్టించారు. వ్యాపారంలో విజయవంతంగా రాణిస్తూ ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్న మార్గదర్శి చిట్ ఫండ్స్ ఎండీ శైలజా కిరణ్ ప్రతిష్టాత్మక మహిళా మార్గదర్శి అవార్డు అందుకున్నారు. హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ తన తండ్రి %ూ×% చిత్రాన్ని చూసి భావోద్వేగానికి లోనయ్యారు. సమంత 15 ఏళ్ల సినీ ప్రయాణాన్ని అద్భుతమైన ప్రదర్శన, కేక్ కట్టింగ్‌తో ఈ వేదికపై ఘనంగా జరుపుకున్నారు. 114 ఏళ్ల పద్మశ్రీ తిమ్మక్క ఎనభై సంవత్సరాల్లో 8000 చెట్లు నాటినందుకుగానూ ఈ వేదికపై సన్మానించారు. జీ తెలుగు తారలు చేసి నవదుర్గ ప్రదర్శన అద్భుతంగా ఆకట్టుకుంది. మోనికా రెబా, హెబా పటేల్, శ్రీదేవి, రోషన్ నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఘనంగా జరిగిన ఈ వేడుకలో టాలీవుడ్ ప్రముఖులైన సంయుక్త మీనన్, మీనాక్షి చౌదరి, మురళీ మోహన్, అన్నపూర్ణ, స్వప్న దత్, ప్రియాంక దత్, జీవిత రాజశేఖర్, శివాని రాజశేఖర్, సుమ కనకాల, కోన వెంకట్, నిహారిక కొణిదెల, అనసూయ, డైరెక్టర్ నందిని రెడ్డి, రజిత, ప్రగతితో పాటు మరికొందరు నటీనటులు పాల్గొని సందడి చేశారు. హృదయాలను హత్తుకునే క్షణాలతో ఈ అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. డాన్స్ ప్రదర్శనలు, అవార్డ్స్ అందుకున్న అనంతరం పలువురు ప్రముఖుల భావోద్వేగభరిత ప్రసంగాలు ప్రేక్షకుల మనస్సులను గెలుచుకుంటాయనడంలో ఎలాంటి సందేహం లేదు

# కేశవరావుది బూటకపు ఎన్‌కౌంటర్

## ■ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో గుండాల మండల కేంద్రంలో నిరసన




**గుండాల మే 22 నవభూమి:** సిపిఐ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ జనరల్ సెక్రెటరీ నంబాల కేశవరావును ఒరిస్సాలో అరెస్ట్ చేసి బూటకపు హత్య చేశారని గుండాల మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గుండాల మాజీ సర్పంచ్ కొమరం సీతారాములు, ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ గుండాల మాజీ ఎంపీపీ ముక్తి సత్యం ఈ సందర్భంగా మాట్లాడుతూ బుటకపు హత్యలు చేసి చంపిన 27 మందిలో ఆదివాసీ ప్రజలు మావోయిస్టు పార్టీ సభ్యులు నాయకులు ఉన్నారు. 55 రోజులుగా కాల్పుల విరమణ శాంతి చర్చలు చేయాలని శాంతి చర్చల కమిటీ, అనేక పార్టీలు, సంస్థలు, ప్రజలు గొంతు ఎత్తి ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం వరుసగా దాడులు చేస్తూ ప్రజా నాయకులను చంపడం మానవత్వానికి, శాంతికి తీవ్రమైన విఘాతం అని వారు అన్నారు. శాంతి చర్చలు కావాలి అంటుంటే చంపడమే మార్గం అంటున్నారు. ప్రజలు ఆదివాసీలు ప్రజాస్వామిక వాదులు మేధావులు అన్ని పార్టీల శ్రేణులు ఆలోచించి ప్రజాఉద్యమాలకు పూనుకోవాలని సిపిఐ( ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పిలుపునిస్తుంది. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి అరెం నరేష్, పార్టీ నాయకులు పర్శక రవి, యాసారపు వెంకన్న, గడ్డం లాలయ్య, పెండేకట్లపెంటన్న,గుండాల ఉపసర్పంచ్ మానాల ఉపేందర్, భానుత్ లాలు, మరియు స్థానిక నాయకులు గోపాల్, పాయం రమేష్,ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం (ఏఐటిఎఫ్) రాష్ట్ర నాయకులు గుండాల మాజీ ఎంపీపీ ఈసం కృష్ణ, జిల్లా నాయకులు అరెం రామారావు తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల వెంట ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలి

## ■ కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం మే 22 నవభూమి ప్రతినిధి:** జిల్లా వ్యాప్తంగా ఉన్న రహదారుల వెంట ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం జల్ సంచెయ్ జన్ భాగీ దారి కార్యక్రమంలో భాగంగా రహదారుల వెంట ఇంకుడు గుంతల నిర్మించడానికి చేపట్టవలసిన చర్య గురించి సంబంధిత అధికారులతో కలెక్టర్ జితేష్ వి పాటిల్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రహదారి వెంట ఇంకుడు గుంతలు ఉండడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. వర్షపు నీరు నేలలోకి ఇంకి భూగర్భ జల మట్టం పెరుగుతుంది,తద్వారా నీటి కొరత సమస్య పరిష్కారం అవుతుందని అలాగే రహదారులపైన నీరు నిల్వకుండా రోడ్ల పాడైపోకుండా ఉంటాయి అని అన్నారు.ఇంకుడు గుంతలు రోడ్ల పక్కన, వర్షపు నీరు నిల్వడానికి ఎక్కువ అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి గ్రామ, మండలం, జిల్లా స్థాయిలో మార్కింగ్లు పెద్ద ఎత్తున చేయాలని పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. మార్కింగ్ చేసిన ప్రదేశాలలో జెసిబి ద్వారా పంచాయతీరాజ్ శాఖ ఏఈ ల పర్యవేక్షణలో ఇంకుడు గుంతలను త్రవ్వాలన్నారు. అనంతరం స్థానికంగా దొరికే చిన్న రాళ్లను గుంతలో నింపాలన్నారు. రానున్న వర్షాకాలంలో చుక్క వర్షపు నీరు కూడా వృధా కాకుండా భూమిలోకి ఇంకే విధంగా ఇంకుడు గుంతల నిర్మాణాలు పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణం సరైన పద్ధతిలో చేపట్టాలని వర్షపు నీరు గుంతలోకి చేరే విధంగా మాత్రమే నిర్మాణం ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇంకుడు గుంత నిర్మాణం అనంతరం త్రవ్విన మట్టిని అలా వదిలేయడం ద్వారా ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టి ఎటువంటి ఉపయోగం ఉండదని, కాబట్టి ఇంకుడు గుంత నిర్మించిన వెంటనే మట్టిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. నిర్మించిన ప్రతి ఇంకుడు గుంత ఫోటోలను జెల్ సంజయ్ జెన్ భాగి దారి పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు.దేశంలోనే జల్ సంచయ్ జన్ భాగీదారి కార్యక్రమంలో జిల్లా రెండవ స్థానంలో ఉందని ఇంకా పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టి మొదటి స్థానంలో నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు

## బ్లాస్టింగ్ కార్మికులకు సింగరేణి ప్రకటించిన రూ.5వేల బోనస్ తక్షణమే చెల్లించాలి



**టేకులపల్లి మే 22 నవభూమి ప్రతినిధి :** కోయగూడెం ఎల్ ఎస్ ఎన్ ఓ బి లో విధులు నిర్వహిస్తున్న బ్లాస్టింగ్, ఇతర విభాగాలలో కాంట్రాక్టు కార్మికులు సుమారు18 మందికి సింగరేణి ప్రకటించిన లాభాల బోనస్ నేటి వరకు చెల్లించకపోవడం బాధాకరమని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ అన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై కేఓసి మేనేజర్ కు కార్మికులతో కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ 18 మంది కార్మికులు బోనస్ కు అర్హులే అయినప్పటికీ లిస్టులో పేర్లు నమోదై ఉన్నప్పటికీ, బోనస్ నేటి వరకు చెల్లించలేదని, బోనస్ చెల్లింపుపై సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నపించుకున్నప్పటికిని ఫలితం లేకుండా పోయిందని అన్నారు. తక్షణమే అర్హులైన కార్మికులకు బోనస్ చెల్లించని ఎడల పిఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు. సంబంధిత అధికారులు జ్యోక్యం చేసుకొని కార్మికులకు బోనసు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొగ్గల లక్ష్మయ్య, సమ్మయ్య సంపత్, భూక్య శ్రీను, బానోతు శ్రీను, వస్త్రం, మాన్సింగ్, యాదగిరి, రత్నాచారి తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సంజీవ నాయక్ ఉదార స్వభావం

### బిఆర్ఎస్ ఉద్యమ కారుడు మహబూబ్ కుటుంబానికి ఆర్థిక సహాయం





**ఇల్లెందు టౌన్ మే 22 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు పట్టణంలో తెలంగాణ ఉద్యమాన్ని దిండిగాల రాజేందర్ నేతృత్వంలో జరుగుతున్న రోజుల్లో ఆయనకు తోడ్పాటు అందించి, తన సేవలు బిఆర్ఎస్ పార్టీకి అందించిన మహబూబ్ ఇటీవల పరమపదించారు. ఇట్టి విషయం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు భూక్యా సంజీవ్ నాయక్ తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ, వారి కుటుంబానికి పది వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని గురువారం ఇల్లందు బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యమకారులు దిండిగాల రాజేందర్, బిఆర్ఎస్ తెలంగాణ బొగ్గు కార్మిక సంఘ మాజీ ఉపాధ్యక్షులు రంగనాథ్, ఇల్లెందు బిఆర్ఎస్ ఆదివాసీ నాయకులు చీమల సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యలమద్ది రవి, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ బావుసింగ్, దేరంగుల పోశము, జబ్బరు, సత్యనారాయణ, రాచపల్లి శీను, శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన



**పాల్వంచ టౌన్ మే 22 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాథపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం( పెద్దమ్మ గుడి) లో గురువారం పురస్కరించుకొని అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవంగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదనతదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్ధ ప్రసాదములు స్వీకరించారు.

**పెద్దమ్మగుడిలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు**

పాల్వంచ మండల పరిధిలోని కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం( పెద్దమ్మ గుడి)లో గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా దేవాలయ ఆవరణలోని శ్రీ



అభయాంజనేయ స్వామి వారికి పంచ అమృతములతో అభిషేకమును అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం హారతి, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్.రజినీకుమారి, దేవస్థాన పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు అడుసుమిల్లి సాయిబాబా, పెండ్లి రామిరెడ్డి, భూక్య గిరిప్రసాద్, చెవు గాని పాపారావు, చెరుకూరి శేఖర్ బాబు, సందుపట్ల రమ్య, శనిగారపు శ్రీనివాసరావు దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల్ని అమలు చేయాలి

### ■ సిపిఎం పార్టీ డిమాండ్

**బూర్గంపాడు మే 22 నవభూమి:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరముర ఆరు నెలలు అయినప్పటికీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఇంతవరకు నెరవేర్చలేదు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. సమావేశం పాపినేని సరోజన అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మండల ఇన్చార్జి ఎంబి నర్సారెడ్డి పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేదవాళ్ళు కి అందిస్తామని హామీ ఇచ్చారు, కానీ అవి సక్రమంగా బూర్గంపాడు మండలంలో జరగట్లేదని నిజమేనా పేద వాళ్ళకి అందే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు, అధికారులు సక్రమంగా సర్వే చేయాలని కోరారు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిజమేనా పేదవాళ్ళు కి అందించాలని అన్నారు. ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన పథకాలన్నీ అమలు కావటం లేదని ఆత్మీయ భరోసా 12000 ఈ మండలంలో ఒక్క సోంపల్లి గ్రామం పైలట్ ప్రాజెక్టు కింద, ఇస్తున్నారని, మిగతా 17 పంచాయతీ లోఎక్కడ కూడా ఆత్మీయ భరోసా ఇవ్వలేదని అన్నారు, మహాలక్ష్మి 2500 ఇవ్వలేదని, గ్యాస్ సబ్సిడీ 500 లబ్ధిదారులకు రావట్లేదని పింఛను 4000 ఇవ్వలేదని వికలాంగులకు 6000 పెంచును రాలేదని, రైతు భరోసా




పూర్తిగా మాఫీ కాలేదని రైతు బంధువ అందరికీ అందలేదని అదేవిధంగా పండించిన వరి ధాన్యం ఇంకా ఇంత మట్టికి పూర్తిగా ప్రభుత్వం కొనుగోలు చేయలేదని అకాల వర్షాలకి వరి ధాన్యం తడిసి ముద్దయి రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతు పంట చేతికొచ్చి మూడు నెలలు అయినా ఇంత మట్టికి ప్రభుత్వం పూర్తిగా కొనలేదు చేయలేదు, రైస్ మిల్లర్లు రైతులు దగ్గర కాటా కి ఐదు కేజీల నుండి 8 కేజీల దాకా తీసుకోవటం జరుగుతుంది నిలువ దోపిడీ అనేది బూర్గంపాడు మండలంలో రైస్ మిల్లర్లు చేస్తున్నారని ఇది ప్రభుత్వం వెంటనే ఇలాంటి వారి పైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు భయ్యా రాము, అబిదా, కనకం వెంకటేశ్వర్లు, గుంటక కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# రైతు సంఘ జిల్లా మహాసభలు జయప్రదానికి మోటార్ సైకిల్ ర్యాలీ





**దమ్మపేట మే 22 నవభూమి:** ఈ నెల 24, 25 తేదీలలో దమ్మపేటలో జరుగు అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని గోపాలపురం గ్రామం నుంచి గండుగులపల్లి, నాగుపల్లి, పట్వారి గూడెం, పార్కుల గండి, నాచారం, ముష్టిబండ, మందలపల్లి మీదుగా దమ్మపేట వరకు మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ యంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము మాట్లాడుతూ జిల్లాలో రైతాంగ సమస్యల మీద ఎన్నో రాజులేని పోరాటాలు నిర్వహించడం జరిగిందని కల్తీ విత్తనాలు ఎరువులను నివారించాలని మార్కెట్ సౌకర కల్పించాలని గిట్టుబాటు ధరల కోసం పార్లమెంటులో చట్టం చేయాలని కేంద్రం తెచ్చిన మూడు రైతు వ్యతిరేకణాల చట్టాలను రద్దు చేయాలని భారతి విద్యుత్ సౌండబిలను ఉపసంహరించుకోవాలని దేశ రాజధాని అయిన ఢిల్లీలో జరిగిన రైతాంగ ఉద్యమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం పాల్గొంన్నది అని, ఈ మహసభ ల సందర్భంగా ఈ నెల 24న సాయంత్రం 5 గంటలకు జయలక్ష్మి సినిమా థియేటర్ నుంచి భారీ ప్రదర్శన నిర్వహించి సంతపాకల స్థలంలో బహిరంగ సభ నిర్వహించటం జరుగుతుందని, ఈ సభకు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, అఖిల భారత ఐక్య రైతు సంఘం జాతీయ కన్వీనర్ కెచ్చల రంగారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ప్రభాకర్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్ద భిక్షం, పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కూకలకుంట రవి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు అమర్లపూడి రాము, అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బుర్ర వెంకన్న, కల్లూరి కిషోర్ తదితరులు పాల్గొని ప్రసంగించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్సం ముత్యాలరరావు, పండురీ వీరబాబు, చాప ముత్యాల రావు, లెతమ రాముడు, కుంజ కాంతారావు, తెల్లం నాగేష్, బండి ఆదినారాయణ, కేసరి వెంకటేష్, కాక వెంకటేష్, గంగాధర నాగమణి, ముక్తేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు





**పాల్వంచ టౌన్ మే 22 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ పట్టణ అల్లూరి సెంటర్ లో గురువారం శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు ఆలయ ప్రధాన అర్చకులు గొడవర్తి రంగనాథచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హనుమాన్ హనుమాన్ కి తొమ్మిది రకాల ప్రసాదాలు, తొమ్మిది రకాల పండ్లు, తొమ్మిది రకాల పండ్ల రసాలు, లక్ష తమలపాకులతో పూజ క్రతువు ను ఘనంగా నిర్వహించారు. ఈ హనుమాన్ జయంతి వేడుక లో వెయ్యి మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించి పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు భక్తులు పొందారు. ఈ జయంతి వేడుకలో అర్చకులు రంగనాథ ఆచార్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ హనుమాన్ జయంతి వేడుకలను అత్యంత వైభవంగానిర్వహించారు.అన్న ప్రసాదాలకు వితరణ సహకారం అందించిన భక్తులందరికీ ఆలయ ప్రధాన అర్చకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు లయన్స్ క్లబ్ పాల్వంచ కిన్నెరసాని అధ్యక్షులు లయన్ కేదారేశ్వర రావు, సెక్రటరీ రేపాక ప్రసాద్ రావు, ట్రెజరర్ ఎండి రంజాన్, లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ డాక్టర్ బి. సుధాకర్ రావు, సభ్యులు లయన్ ఎన్.పి నాయుడు, లయన్ ధార నరసింహారావు, లయన్ వై యస్ సాంబశివరావు, కేటీపీఎస్ ఉద్యోగులు రేగళ్ల తండా ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ కే సైదులు పాల్గొన్నారు

# ఘనంగా ఊరు వాడ హనుమన్ జయంతి వేడుకలు

### చిన్నారులు కోలాటంతో నృత్యాలు

### స్వామి వారికి నాగర సంకీర్తన

**అన్నపురెడ్డిపల్లి మే 22 నవభూమి:** మండలంలో గురువారం నాడు హనుమాన్ జయంతి సందర్భంగా స్వామి వారికి మొదటిగ ఆలయలలోన్ని అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వచించి భక్తులకు అన్నప్రసాదం అందజేసి స్వామి వారికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హిందూ సంప్రదాయ నృత్యంతో, కోలాటం ఆట పాటలతో, ఊరేగింపుగా ఆనంధోత్సవంతో హనుమాన్ జయంతి వేడుకలు జరుపుకొన్నారు





# మ్యాచింగ్ గ్రాంట్ చెక్ అందజేత

**కొత్తగూడెం మే 22 నవభూమి ప్రతినిధి:** జీకే ఓసి ఈపి ఆపరేటర్ మూల్చంద్ మణుగూరు పీకే ఓసిలో డంపర్ పై విధులు నిర్వహిస్తూ ఈ నెల 19న ప్రమాదం లో మరణించారు. మరణాంతరం సింగరేణి ఉద్యోగుల నెలసరి జీతం నుండి రూ 20 చొప్పున రికవరీ చేసి కంపెనీ మొత్తంగా రూ 10,46,892 చెక్కును మూల్చంద్ సతీమణి హరిదేవి విశ్వకర్మ కు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు గురువారం అందజేశారు. మేనేజ్మెంట్ షేర్ రూపది లక్షలు బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేసి రసీదు ఇచ్చారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ మూల్చంద్ విధి నిర్వహణలో మరణించడం చాలా బాధాకరమని, వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జీఎం గారితో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జున రావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఏ.ఉపేంద్ర బాబు, ఎస్ ఓ టు జీఎం జివి కోటిరెడ్డి, డిజిఎం(పర్సనల్) బి శివ కేశవ రావు, జీకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం శ్రీ రమేష్, జీకే ఓసి యాక్టింగ్ మేనేజర్ వివి మధుకర్, ఏరియా ఏస్టేట్స్ ఆఫీసర్ బి.



తౌరియా, జీకే ఓసి సంక్షేమాధికారి ఎండి. ఖలీల్ అహ్మద్, జీకే ఓసి ఏఐటియుసి పిట్ సెక్రెటరీ ఎం.ఆర్.కే.ప్రసాద్, ఐఎన్టియుసి పిట్ సెక్రెటరీ గోపు కుమార్, ఇతర యూనియన్ ప్రతినిధులు కే. రాములు, జె.గట్టయ్య, సిహెచ్. సాగర్, కే.సౌజన్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## దిశ కమిటీ కార్యాలయాన్ని ప్రారంభించిన

# జిల్లా సిపిఐ కార్యదర్శి షాబీర్ పాషా





**కొత్తగూడెం మే 22 నవభూమి ప్రతినిధి:** దిశ ఉమెన్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ కార్యాలయాన్ని సిపిఐ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె షాబీర్ పాషా గురువారం ప్రారంభించి మాట్లాడారు. దిశా కమిటీని ఏర్పాటు చేసుకోవడం వలన మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలకు ఇక్కడ పరిష్కార మార్గం దొరుకుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దిశ ఉమెన్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ వాసర్ల నాగమణి, దిశ జిల్లా కమిటీ ప్రెసిడెంట్ దీప్తినాగేందర్ న్యాయవాది, డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ కనుకుంట్ల రాములమ్మ, జనరల్ సెక్రెటరీ మాధవిలత, అనంత లక్ష్మి, రమాదేవి, గౌరవ సలహాదారుగా బొమ్మెర శ్రీనివాస్ మరి కొంతమందిని కమిటీ ఎంపిక చేసుకోవడం సంతోషకరమని అభినందించారు. సింగరేణి హెడ్ ఆఫీస్ ఏరియాలో కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా దిశ కమిటీ ప్రెసిడెంట్ వాసర్ల నాగమణి మాట్లాడారు. మహిళల పట్ల ఎటువంటి అగత్యాలు,అన్యాయాలు జరిగిన వారికి అండదండగా నిలబడి మహిళల శక్తిని చూపించాలని దీమా వ్యక్తం చేశారు. ఈ కమిటీ కొత్తగూడెం జిల్లాకు పరిమితం కాకుండా రాష్ట్రం మొత్తం విస్తరింప చేస్తామని తెలియజేశారు. కార్యక్రమానికి న్యాయవాది మల్లెల ఉషారాణి, కొచ్చర్ల రాణి, విజయమ్మ పాల్గొని కమిటీని



అభినందించారు. దిశా కమిటీ భద్రాచలం నియోజకవర్గం ఇన్చార్జి నాగుల కుసుమ, మణుగూరు మండల ప్రెసిడెంట్ రమాదేవి, అశ్వాపురం మండల ఇన్చార్జి కూటల దుర్గ, ఎగ్జిక్యూటివ్ నెంబర్ జక్కుల సుశీల, గౌరవసలహాదారు సయ్యద్ సర్వర్, కొత్తగూడెం టౌన్ ప్రెసిడెంట్ మహమ్మద్ అమీన్, వైస్ ప్రెసిడెంట్ గుగులోతు కవిత, తదితరులు పాల్గొన్నారు

# టిజెఎఫ్ రజతోత్సవ వేడుకలను జయప్రదం చేయాలి

### ■ టిజేఎఫ్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం, నవభూమి మే 22 :** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టిజెఎఫ్) యూనియన్? 25 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా ఈ నెల 31న హైదరాబాద్ లో జరగనున్న రజతోత్సవ ప్రారంభ వేడుకలను జయప్రదం చేయాలని టిజెఎఫ్? జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు పిలుపునిచ్చారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం టియుడబ్ల్యూజే (టిజెఎఫ్) వాల్ పోస్టర్ ను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవ సంబరాలను నిర్వహించబోతున్నామని, ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి శెట్టి



రజనీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, వనం నాగయ్య, మందుల ఉపేందర్, దుంపల భాస్కర్, శ్రీధర్ శర్మ, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, నరాని సాయి, కెమెరామెన్ల సంఘం పృద్వి, గడ్డం సతీష్, శంకర్, నాయకులు వెంకటకృష్ణ, పిసిడబ్ల్యూ నరేష్, పొన్నెబోయిన పానకాలరావు, ఉల్లోజు రమేష్ , ఇసంపల్లి వెంకటేశ్వర్లు, నల్లమోతు శ్రీనివాస్, వెంపటి నాయుడు, రాజేందర్ రెడ్డి, గిరి పాల్గొన్నారు

# పోయిన బంగారాన్ని గంటలో బాధితులకు అప్పజెప్పిన బూర్గంపాడు ఎస్సై రాజేష్



**బూర్గంపాడు మే 22 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక లో ఈస్ట్ గేటు ప్రాంతంలో బంగారాన్ని పోగొట్టుకున్న బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసిన వెంటనే రంగంలోకి దిగి బూర్గంపాడు ఎస్సై రాజేష్ వారి సిబ్బంది విచారణ చేశారు. సుమారు 25 తులాల బంగారం బండి పై వెళ్తూ పోగొట్టుకున్న బాధితుడికి అండగా నిలిచి వారి బంగార వస్తువులను గంట సమయంలో అందజేయడం జరిగింది. ఈ క్రమంలో ఎస్సై రాజేష్ కి, బంగారం విచారణలో సహకరించినటువంటి ఐటిసి హెచ్ఆర్ శ్యామ్ కిరణ్ కి, ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ కి ధన్యవాదాలు బాధితులు తెలియజేశారు. పోలీసులంటేనే భరోసా... పోలీసులంటే నమ్మకం. నాల్గవ సింహం. తన సొత్తు గంటలో చేదించి అందించినందుకు ఆ కుటుంబం వీరందరికీ ఎంతో రుణపడి ఉన్నట్లు హర్షం వ్యక్తం చేస్తూ ఉన్నారు

# అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ ,డిఎస్పీ రెహమాన్



**కొత్తగూడెం మే 22 నవభూమి ప్రతినిధి:** జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో గురువారం భాగ్యరెడ్డి వర్మ జయంతిని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప మహనీయులు, గొప్ప సంఘసంస్కర్త భాగ్యరెడ్డి వర్మ అన్నారు. భాగ్యరెడ్డి అసలు పేరు మ్యాదరి భాగయ్య అని, ఎన్నో పోరాటాల ఫలితంగా వర్మ అనే బిరుదు వచ్చిందని అన్నారు. సమాజంలో అందరూ సమానమే అని,సమసమాజ నిర్మాణం కోసం పోరాటం చేసారని అన్నారు. అణగారిన, దళితుల అభివృద్ధికి విద్యాసంస్థలు నెలకొల్పి వారి జీవితాల్లో విద్య తో వెలుగులు నింపారని కొనియాడారు. జగన్ మిత్ర మండలిని స్థాపించి దళితుల చైతన్యం కోసం పాటుపడ్డారని అన్నారు. దేవదాసి, జోగిని వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమాలు నడిపి వారి కోసం కృషి సల్పారని అన్నారు. వారి జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, అడ్మిన్ ఆర్.ఐ లాల్ బాబు, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఎం.టి.ఓ సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 60 మీమీ వర్షం పడిన తరువాతనే

# పత్తి రైతులు విత్తనాలను విత్తాలి

### ■ కామేపల్లి ఏవో బి. తారా దేవి

**కామేపల్లి, నవభూమి,మే 22 :** కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు, పత్తి విత్తనాలకు కొ నుగోలు పై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మండల వ్య వసాయ శాఖ అధికారి బి.తారా దేవి, వ్య వసాయ విస్తరణ అధికారి జి.ఉష రైతు లకు అవగాహన కల్పించారు. ప్రత్తి వేసే రై తులు 60 మి.మీ.వర్షం పడిన తర్వాత మాత్రమే విత్తనాలను విత్తుకోవాలని, భూమిలో సరైన తేమ లేకపోతే విత్తనం సరి గా మొలకెత్తదని, ఒకవేళ మొలకెత్తినా ఎదుగుదల సరిగా కనిపించదని తెలి పారు. రైతులు తొందరపడి విత్తనాలను విత్తరాదని, మంచిగా రెండు మూడు వానలు పడి భూమిలోని వేడి బయటికి వెళ్లిన తర్వాత మాత్రమే విత్తనాలను విత్తుకోవాలని కోరారు. లేదంటే చావు విత్త నాల ఖర్చు అనవసరంగా అధిక భారం అవుతుందని ఈ విషయాన్ని రైతులు గమనించాలని కోరారు. పత్తి బోల్ గార్డ్ 2 విత్తన ప్యాకెట్ ధర ఒక్కొక్క ప్యాకెట్టు 475 గ్రాముల ప్యాకెట్ ధర 901 రూపాయలు మాత్రమే నని, రైతు కొనే ప్రతి ప్యాకెట్ కు బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నా రు. జిల్లాలోని ఆర్థికృత



లైసెన్స్ డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, పంట కాలం ముగిసేంతవరకు బిల్లును భద్రంగా ఉంచుకోవాలని సూచించారు.

బిల్లులో తప్పనిసరిగా విత్తన కంపెనీ పే రు, విత్తన రకం, బ్యాచ్ నెంబర్ లాట్ నెంబర్, ఖరీదు పత్తి ప్యాకెట్ పై తప్పని సరిగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక పంచాయతీ కార్యదర్శి, రైతులు హట్కర్ రాంబాబు, లకావత్ రాందాస్, హట్కర్ సక్రాం తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పథకంతో నెరవేరబోతున్న పేదవాడి చిరకాల వాంఛ





**కారేపల్లి,నవభూమి, మే22 :** ఇందిరమ్మ పథకంతో పేదవాడి చిరకాల వాంఛ నెరవేరబోతుందని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం కారేపల్లి మండలంలో పర్యటించిన ఆయన ఇమ్మడి తిరుపతిరావు ఇంట్లో జరిగిన విలేకరులతో సమావేశంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్‌తో కలిసి మాట్లాడారు. ఇందిరమ్మ మొదటి విడుతగా నియోజవర్గానికి 3500 ఇండ్ల చొప్పున రాష్ట్రంలో 4.50లక్షల ఇండ్లు మంజూరు అయ్యాయన్నారు. ఇందిరమ్మ ఇండ్ల అర్హుల తుది జాబితా ఈనెలాఖరుకు ఫైనల్ అవుతుందన్నారు. నాల్గేండ్లలో 20 లక్షలు ఇండ్లు కట్టనున్నామనితెలిపారు. ప్రతి పేదవాడికి ఇల్లు అందుతుందని ఆత్రుత్త పడాల్సిన అవసరం లేదన్నారు. ఇల్లు కట్టుకుంటున్న వారికి ప్రతి సోమవారం బిల్లులు అప్ చేయటం పైకం పడటం జరుగుతుందన్నారు. జూన్ 2న వేయి ఇండ్ల గృహప్రవేశాలు చేయనున్నట్లు తెలిపారు. భూ భారతితో రైతుకు తమ కష్టార్జితంపై భరోసా కల్గనుందన్నారు. జూన్ 2 నుండి రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టు ఎంపికైన గ్రామాలు మినహా మిగతా రెవిన్యూ గ్రామాలలో పేరుకపోయిన రెవిన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తహసీల్దార్ల ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థలు రద్దు చేసిందని, నేడు ప్రజల కోరిక మేరకు గ్రామాల్లో రెవిన్యూ అధికారులకు నియమిస్తున్నట్లు తెలిపారు. భూ సర్వేకు రాష్ట్రంలో 6వేల మంది లైసెన్డ్ ట్రైన్డ్ సర్వేయర్లను నియమించే కార్యక్రమాన్నిచేపట్టామని దానికి 11వేల మంది దరఖాస్తులు చేసుకున్నట్లు మంత్రి తెలిపారు. వీరికి ఈనెల 26 నుండి 60 రోజుల పాటు శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. వీరితో పాటు ప్రభుత్వ పక్షాన వేయి మంది సర్వేయర్లును నియామక ప్రక్రియ చేపట్టుతున్నట్లు తెలిపారు. రైతుకు నష్టం లేకుండా తడిసిన ధాన్యంను కొనుగోలు చేస్తామని మంత్రి రైతులకు భరోసా ఇచ్చారు.

**ఆశీర్వాదాలు, పరామర్శలు**

కారేపల్లి మండలం చీమ్నాతండాలో రైతు బంధు మాజీ కన్వీనర్ గుగులోత్ శ్రీను కుమారుడు గుగులోత్ వినోద్‌ప్రియాంకల వివాహ వేడుకకు హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్‌లు నూతనవధువరులను ఆశీర్వదించారు. కారేపల్లిలో నాంచరమ్మ మానవరాలు వివాహవేడుకలో పాల్గని నూతన దుస్తులను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న తెలంగాణ ఉద్యమకారుడు సాధిక్ అలీ ని పరామర్శించారు. దుబ్బతండా గ్రామపంచాయతీ సర్పంచ్ భద్రి భర్త గుగులోత్ అమర్ సింగ్ ఇటీవల మృతి చెందటంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు. కుమారుడు గుగులోత్ సంతోష్ కు సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమాలలో మార్క్‌ఫెడ్ మాజీ ఉపాధ్యక్షులు బర్ర రాజశేఖర్, బానోత్ విజయబాయి, ఇమ్మడి తిరుపతిరావు, గుగులోత్ శ్రీను, ఇమ్మడి రమాదేవి తదితరులు పాల్గొన్నారు

# 26 నుండి సర్వేయర్లకు శిక్షణ తరగతులు

### ■ కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం మే 22 నవభూమి ప్రతినిధి:** భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే చేయడం కోసం లైసెన్సు సర్వేయర్లుగా ఎంపికైన వారికి ఈనెల 26 నుండి జూలై 26 వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. కొత్తగూడెం మైనింగ్ కళాశాలలో లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కోసం జరుగుతున్న ఏర్పాట్లను గురువారం కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలో తరగతి గదులు, డ్రాయింగ్ రూమ్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 426 అభ్యర్థులకు 50 రోజుల పని దినాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ఉదయం 9 గంటలకు క్షేత్రస్థాయిలో శిక్షణ 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు థియరీ, ప్రాక్టికల్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణ కోసం అవసరమైన ప్రొజెక్టర్లు, బోర్డులు తదితర అన్ని పరికరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భూభారతి చట్టం అమలులో సర్వేయర్ల పాత్ర కీలకమని కాబట్టి శిక్షణ తరగతులలో అభ్యర్థులకు భూభారతి చట్టంపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు.

ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఉమ్మడి ఖమ్మం జిల్లా మైనింగ్ కళాశాలల ఏడి శ్రీనివాస్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాస్, మైనింగ్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# యువ న్యాయవాదికి డాక్టర్ పట్టా




**కొత్తగూడెం మే 22 నవభూమి ప్రతినిధి:** చైతన్య విశ్వవిద్యాలయం, హైదరాబాదు నుండి పీహెచ్డీ పట్టా అందుకుని గురువారం నుండి అధికారికంగా డాక్టర్ కె. ప్రవీణ్ కుమార్‌గా గుర్తింపు పొందిన యువ న్యాయవాది కన్నెకంటి ప్రవీణ్ కుమార్ పలువురి న్యాయవాదులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రవీణ్ విజ్ఞాన సాధనకు, పట్టుదలకు గర్వపడుతున్నామన్నారు. భవిష్యత్తులో ప్రవీణ్ మరెన్నో విజయాలు సాధించి, న్యాయవృత్తికి విశేష గౌరవాన్ని తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, ప్రవీణ్ కి బార్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ ఉపాధ్యక్షులు జే గోపికృష్ణ కార్యదర్శి మాధవరావు, కార్యవర్గ సభ్యులు కాసాని రమేష్ ఉప్పు అరుణ్ ప్రసాద్ కె చిన్నికృష్ణ అడపాల మహాలక్ష్మి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు ఇంకా ప్రవీణ్ విజయయాత్ర నిత్యం కొనసాగాలని కోరుకున్నారు.

# ఉపాధి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

### వ్యకాస రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నెకంటి సంగయ్య



**ఖమ్మం రూరల్, నవభూమి, మే 22:** ఉపాధి హామీ కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నెకంటి సంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో పనిచేసిన ఉపాధి కూలీలకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని కోరుతూ ఖమ్మం రూరల్ ఎంపీడీవో కుమార్ కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంగయ్య మాట్లాడారు. మండలంలోని పలు గ్రామాల్లో నిరుపేదలు ఉపాధి హామీ పనులు చేస్తే ఇప్పటివరకు డబ్బులు చెల్లించకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కూలీల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉపాధి పని ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాపనేని వెంకటేశ్వర్లు, వ్యకాస నాయకులు నందిగామ కృష్ణ, జింక బాలరాజు, కస్థల రాములు, వేల్పుల శ్రీను, నూకల బాలరాజు, దుండిగల వెంకటేశ్వర్లు, ఏపూరి మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# పూలమాల వేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు

**ఉప్పల్ నవభూమి :** మీర్ట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని డైమండ్ హిల్స్ కాలనీ నుండి హజ్ (పవిత్ర స్థల సందర్శన) యాత్రకు వెళ్లనున్న మైనారిటీ నాయకులు మహమ్మద్ ఇబ్బాల్ ని కలిసి పూలమాల వేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి,డైమండ్ హిల్స్ కాలనీవాసులు హబీబుద్ధిన్,స్థానిక నాయకులు నిసార్ అహ్మద్ గోరి,దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు



# మారుమూల గిరిజన గ్రామాలకు సైతం గెలుపు ఫలాలు చేరవేస్తాం

- పల్లెల ప్రగతికోసం ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేశాం
- గ్రామాల్లో కనీస వసతుల కల్పన భాధ్యతను విస్మరించను
- పోడు పట్టాల సమస్యపై ప్రత్యేక దృష్టిసారిస్తా
- నియోజకవర్గంలో రహదారుల సమస్యకు శాశ్వత పరిష్కారం
- అభివృద్ధి నిర్మాణాల నాణ్యతను అధికారులు నిత్యం పర్యవేక్షించాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- రూ.157.5లక్షల నిధులతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు



**పాల్వంచ టౌన్ మే 22 నవభూమి ప్రతినిధి:** మారుమూల గిరిజన గ్రామాలు, గిరిజన గుంపులను మరింత అభివృద్ధి చేసి చూపెడతానని కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రజలకు హామీ ఇచ్చారు. గురువారం మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయితీలలో రూ.157.5లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ పల్లెల్లో ప్రగతి కోసం ప్రత్యేక ప్రణాళిక రచించి అన్ని విధాల అభివృద్ధి పరచడానికి ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో తనపై అపారమైన నమ్మకంతో నమ్మి ఓటేసి గెలిపించిన ప్రజలకు మౌలిక వసతులు కల్పన బాధ్యతను విస్మరించనని అన్నారు. పోడు పట్టాల సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యకు పరిష్కారం చూపించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమిష్టి కృషి, నిర్ణయాలతో నియోజకవర్గంలో సమస్యలన్నీ పరిష్కరించుకుందామని, అభివృద్ధిలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకున్నామని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ దార ప్రసాద్, ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, పంచాయతీరాజ్ డి ఈ రామకృష్ణ, ఎలక్ట్రికల్ ఏ డి ఈ , సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య, బరపటి వాసు, సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొండా వెంకన్న, సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, నాయకులు శనగరపు శ్రీనివాసరావు, మన్యం వెంకన్న, మాజీ ఎంపీటీసీ వీర మోహన్ రావు, వై.ఎస్ గిరి, నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకట్రావు, జకరయ్య, వేములపల్లి శ్రీను, రంజిత్, సిహెచ్. శ్రీను, చెన్నయ్య, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు, వివిధ శాఖల డి ఈ లు,ఏ ఈ లు అధికారులు, స్థానిక ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





# పాపకొల్లులో పంచముఖ ఆంజనేయ విగ్రహం ఆవిష్కరణ



**జూలూరుపాడు, మే 22 (నవభూమి ప్రతినిధి)-** మండల పరిధిలోని పాపకొల్లు గ్రామంలో కాకతీయులు నిర్మించిన పురాతన శివాలయం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో గల ఉమా సోమలింగేశ్వర దేవాలయంలో పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించారు. గురువారం హనుమజ్జయంతి సందర్భంగా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ ఆవరణలో మరొక వైపు రాధాకృష్ణుల విగ్రహాన్ని సైతం ప్రతిష్టించారు. ఈ కార్య క్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలో రామాలయం, వెంగన్నపాలెం, గుండేపుడి, అనంతారం, కాకర్ల,పడమట నర్సాపురం, వినోబానగర్ తదితర ప్రాంతాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు

# ఎంపీ వద్దిరాజు భగవాన్ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 22:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గురువారం బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని శ్రీఅభయాంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన మనుమరాలు వద్దిరాజు సహశ్రికను వెంట తీసుకుని ఆలయాన్ని సందర్శించి గోత్ర నామంతో ప్రత్యేక పూజలు చేశారు.తెలంగాణ రాష్ట్రం,ప్రజలు శాంతి సౌభాగ్యాలతో సుభిక్షంగా వర్ధిల్లాలని, బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు నిండూ నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని ఎంపీ వద్దిరాజు భగవంతున్ని వేడుకున్నారు.ఈ సందర్భంగా వేద పండితులు ఎంపీ వద్దిరాజుకు సాదర స్వాగతం పలికి కండువా,పూలదండతో సత్కరించి,పండ్లు, తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు.